# గోకుల్ నగర్ యాదవ సంఘం గణపతి వద్ద నిత్య అన్నప్రసాద వితరణ

**రామగిరి,ఆగస్టు 30 (నవభూమి న్యూస్):** కల్వచర్ల గ్రామంలోనీ గోకుల్ నగర్ యాదవ సంఘం గణపతి మండపం నందు తొమ్మిది రోజులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరుగుతుంది అందులో భాగంగా నాలుగవ రోజు గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐతం రాయమల్లు మంగమ్మ మనువడు (ఐతం కుమార్ స్వప్న గార్ల కుమారుడు)ఆర్యన్ దీప్ బోయిన సురేష్ స్రవంతి కుమారుడు వేద ఆర్యన్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం వారి సహకారంతో గణపతి మండపంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఉత్సవానికి విచ్చేసిన భక్తులకు, గ్రామస్థులకు మరియు ఆ ప్రాంతంలోని పేదవర్గాలకు అన్నం, కూరలు, ప్రసాదం వడ్డించారు. సుమారు వందలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాద వితరణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అన్నదానం మహాదానం. గణపతి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాం అని తెలిపారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని వారు హామీ ఇచ్చారు.అన్నదానంలో పెద్ద ఎత్తున సేవాదారులు పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, గడ్డి శ్రీకాంత్ , సంఘం కుమార్,కురుమల్ల కుమార్, పంజాల హరీష్,గడ్డి హరీశ్, కురుమల్ల సంజీవ్, కొయ్యడ పరశు రాం,గొట్టిముక్కల మల్లేష్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.




## మిర్యాలగూడ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### సీఎం రేవంత్‌ను కోరిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 30:-** మిర్యాలగూడ నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అభివృద్ధిలో ఎన్నో సంవత్స రాలుగా వెనకబడి ఉంది నియోజకవర్గంలో శ్రామికులు , కార్మికులు, గిరిజలులు అధికంగా ఉన్నారని నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కోరినట్టు బిఎల్ఆర్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనస భ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి విన్నవించగా సావధానంగా విని హామీ ఇచ్చారని తెలిపారు..

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 30:** పురపాలక కేంద్రంలో శనివారం ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోయిన పోత గళ్ళ సతీష్ కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయగా అట్టి డబ్బులను నాలుగో వార్డ్ ఇంచార్జ్ కుక్క కుమార్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితోపాటు మాజీ కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుక్క స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దల సుధాకర్, నాయకుల కొమ్ము లక్ష్మణ్, ఎడ్ల లింగస్వామి, శ్యాంబాబు, గణేష్, ధనుంజయ, అనిల్, సల్మాన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 30:** పురపాలక కేంద్రంలో శనివారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి హాజరై స్థానిక నేతాజీ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మని పార్టీ శ్రేణులతో కలిసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనుకకు తీసుకోవాలని బేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా నాయకులు చిక్క కృష్ణ, పల్లకాడి బసవయ్య, మేకల చొక్కా రెడ్డి ,చింతల రామకృష్ణ, నాయకులు గంగాదేవి విజయ్, మేకల చంద్రవాస్ , బడుగు శ్రీకాంత్, కృష్ణారెడ్డి, దోసపాటి అంజయ్య, దోసపాటి కృష్ణ బిక్షపతి చారి, స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజుచే మెమెంటో అందుకున్న కందుకూరి సుదర్శన్

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 30 :-** గత 23 సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక కన్వీనర్ డా మువ రామారావు ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాలలో మూఢనమ్మకాల నిర్మూలనకై కృషి చేస్తున్నందుకు శనివారం నల్లగొండ నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయ అధికార సేవ సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమంలో నమ్మొద్దు నమ్మొద్దు మూఢనమ్మకాలు, ఎయిడ్స్, డ్రగ్స్, బాల కార్మికులపై సామాజిక గీతాలు ఆలపించినందుకు నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి దుర్గా ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, నర్సింగ్ కోటయ్యలు మిర్యాలగూడకు చెందిన కందుకూరి సుదర్శన్ కు మెమొంటో బహుకరించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి చేసిన మ్యాజిక్ ను ప్రధాన న్యాయమూర్తి అభినందించారు.




### జిల్లా కేంద్రంలో అక్షయ్ రికార్డింగ్ స్టూడియో

# ప్రారంభించిన డాక్టర్ ఆదిత్య పరశ్రీ స్వామిజీ



**వీపనగండ్ల ఆగస్టు 31 నవభూమి:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నాయకులకు అక్షయ్ రికార్డింగ్, మరియు డబ్బింగ్ స్టూడియో ఎంతో ఉపయోగపడుతుం దని, శ్రీశ్రీశ్రీ అంబత్రేయ క్షేత్రం పీఠాధిపతి, శ్రీశ్రీశ్రీ డాక్టర్ ఆదిత్య పరశ్రీ స్వామి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అక్షయ్ రికార్డింగ్ స్టూడియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, వారి చేతుల మీదుగా ప్రారంభించి, నిర్వాహకులు మీసాల రామన్నకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆదిత్య పరశ్రీ స్వామి మాట్లాడుతూ,,, రాజకీయ నాయకులకు, స్వచ్ఛంద సంస్థలకు, జానపదా గేయ కవులకు, కళాకారులతో, వివిధ మంచి మంచి పాటలు పాడిస్తూ, మీసాల రామన్న తనకంటూ ఒక గుర్తింపు పొందారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, అక్షయ్ రికార్డింగ్ స్టూడియో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, ప్రముఖ గాయకులు రచయిత కవి. కాక అంజన్న. కౌన్సిలర్ కళావతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినోద్ కుమార్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. కృష్ణయ్య, తెలంగాణ జానపద కళాకారుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు చీర్ల నాగేంద్ర సాగర్, లంబడి హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు శివనాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కేశవులు, జిల్లా





ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ధూంధాం కళాకా పాము నాగులు, సురేష్, గాయకుడు సంధ్యారాణి, శ్యామల, రచయిత ఉందెకోటి కృష్ణయ్య, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, కవులు కళాకారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోని మంథని ఎమ్మెల్యే

- 40బస్తాల లెక్క చెప్పని అధికారిపై చీటింగ్ కేసు పెట్టాలి
- పోలీసులు రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి, ఆగస్టు 30 (నవభూమి న్యూస్):** ఒక్క బస్తా యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతుంటే రైతుల గోస పట్టించుకోకుండా మంథని ఎమ్మెల్యే మీటింగ్ పెట్టి వెళ్లిపోయాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నాడు. కేంద్రం నిర్వాహకుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాడు. అయితే సదరు వ్యాపారి బాబురావు గోదాంలో 110బస్తాలు ఉన్నాయని, ఇప్పటికే 40మంది టోకెన్లు తీసుకున్నారని వివరించారు. ఈ క్రమంలో మిగిలిన వాటి గురించి అడుగగా సరైన సమాధానం చెప్పలేదు. దీంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు వ్యాపారి, వ్యవసాయ అధికారులు, పోలీసుల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ చౌరస్తాలో రైతులతో కలిసి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే శుక్రవారం మంథనికి వస్తున్నాడంటే యూరియా బస్తాలు వస్తాయని అనుకున్నామని, కానీ ఆయన వేల మంది పోలీస్ పహారాలో వచ్చి రైతులను కలువకుండా వారి గోస వినకుండా మీటింగ్‌లు పెట్టుకుని వెళ్లిపోయాడని అన్నారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా, మంత్రిగా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా రైతులను పట్టించుకోకపోవడంతో రైతులకు దిక్కుగా ఉన్న ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులకు అండగా నిలిచామన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి తాము సామరస్యంగా రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు తో మాట్లాడితే పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడని, 110బస్తాలను 40మంది రైతులకు రెండు చొప్పున ఇస్తామని చెప్తుండగా వ్యవసాయ అధికారి మాత్రం రైతులకు 70బస్తాలు ఇస్తామని చెప్తున్నారని తెలిపారు. అయితే మిగిలిన 40బస్తాల మాటేమిటని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. మిగిలిన బస్తాలను రాత్రికి రాత్రి కాంగ్రెస్ నాయకులకు ఇస్తే



వాళ్ళు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే నాయకత్వంలోనే యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుందని, కల్వచర్లలో అక్రమంగా తరలిస్తున్న వంద బస్తాలను పట్టుకున్నారని ఆయన తెలిపారు. 40బస్తాలపై సమాధానం చెప్పని వ్యవసాయ అధికారిపై చీటింగ్ కేసు పెట్టాలని, సదరు వ్యాపారిపై కేసు పెట్టి విచారణ చేసి అసలు దోషులను బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రంలో జరిగిన వ్యవహారానికి మంథని ఎస్ఐ ప్రత్యక్ష సాక్షి అని ఆయన ముందే నిర్ధారణ అయిందన్నారు. పోలీసులు సైతం అత్యుత్సాహం చూపుతున్నారని, పోలీసులు రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం చేయాలే తప్ప కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకవద్దని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా ఈ విషయంలో మానిఫెస్టో కమిటి, 420కమిటి చైర్మన్ స్పందించాలని, ఈ ప్రాంతల ప్రజల ఓట్లతో 40ఏండ్లుగా అధికారం వచ్చిందనే విషయాన్ని గుర్తించాలన్నారు. రైతుల ఉసురు తాకినోళ్లు ఎవరూ బాగుపడులేదని, ఈ గోస వట్టిగనే పోదన్నారు.

# సీఐటీయూ రాష్ట్ర5వ మహాసభల లోగో ఆవిష్కరణ




**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(30)** తెలంగాణ సిఐటియు రాష్ట్ర5వ మహాసభలు డిసెంబర్ 7,8,9వతేదిల్లో మెదక్ పట్టణంలో జరగబోతున్నాయని,మహాసభల లోగోను సిఐటియురాష్ట్రకార్యవర్గ సమావేశంలో శనివారం ఆవిష్క రించారు.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ,మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పడి మహాసభల ఏర్పాటులు కొనసాగిస్తుందని, ఈమహాసభల సందర్భంగా ప్రతి గ్రామంలో ఉన్న సిఐటియు అనుబంధ సంఘాల సభ్యులతో అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులతో సమావేశాలు జరుగుతున్నాయన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా సమర శీల మైన పోరాటాల నిర్వహిస్తూ అగ్ర భాగాన ఉందన్నారు. కాంట్రాక్టు కార్మికులశ్రమదోపిడిక వ్యతిరేకంగా అనేక పరిశ్రమంలో కూడా సిఐటియు పోరాడుతుందని కార్మికులకు అండగా నిలబడు తుందన్నారు. అలాగే స్కీమ్ వర్కర్లు మొదలుకొని ప్రభుత్వ రంగ కార్మికుల సమస్యల వరకు అన్ని తరగతుల కార్మికుల సమస్యల మీద నిలబడుతూ కార్మికులనుసంఘటితంచేయడం అన్నారు.వారి హక్కులను కాపాడడం,ఉద్యోగ భద్రత తదితర విధానపరమైన అంశాలలో కూడా మన సిఐటియు కార్మిక వారిగా పక్షపాతిగా ఉంటుందన్నారు. ఇలాంటి నేపథ్యంలో జరుగుతున్న రాష్ట్ర5వమహాసభలు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కార్మికవర్గం నిర్వహించేపోరాటాలు భూమికకానుందన్నారు. మెదక్ పట్టణంలో జరిగే మహాసభల్లో ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించబోతున్నామన్నారు. అందుకని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నకార్మిక వర్గం,శ్రేయాభిలాషులు, మేధావులందరు ఈమహాసభలు జయప్రదాయానికి సహకరించి ఆహ్వాన సంఘం చేసే ఏర్పాట్లకు మెదక్ పట్టణప్రజలు కూడా సహక రించాలని కోరారు.ఈమహాసభల లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి పాలడుగుభాస్కర్, రాష్ట్రసీనియర్ నాయకులు పి.రాజారావు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఎస్.వీరయ్య, జె.వెంకటేష్, ఎస్వీ రమ, కళ్యాణం వెంకటేశ్వరరావు, టి.వీరారెడ్డి, వంగూరు రాములు, కె.ఈశ్వర్ రావు, ఎం.పద్మశ్రీ, బి.మధు, వి.ఎస్.రావు, కురపాటి రమేష్, కాసు మాదవి, ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ఆడివయ్య,సిఐటియు మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు

**పెన్‌పహాడ్, ప్రతినిధి ఆగస్టు 30 (నవభూమి):** ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లింగాల, ధూపహాడ్, న్యూ బంజారా హిల్స్, జల్మాల్ కుంట తండా, గూడెపుకుంటా గ్రామపంచాయతీలో శనివారం ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సరత్వమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డి, పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పలువురి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం పాటుపడుతుందని, మంజూరు అయిన లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రభుత్వ సాయాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశయ్య, ధూపహాడ్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, లింగాల గ్రామ శాఖ అధ్యక్షులు జూకూరి గాంధీ, దాచేపల్లి భరత్, గార్లపాటి స్వర్ణ, నారాయణ ప్రవీణ్ రెడ్డి, గజ్జల సైదిరెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భూక్య శివ నాయక్ వివిధ గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిపై అవగాహన కల్పించిన వైద్యాధికారి మొయిద్



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 30:-** టీబీ ముక్త్ అభియాన్ లో భాగంగా అవంతీపురం గురుకుల పాఠశాలలో క్షయ (ట్యూబర్‌క్లోసిస్ టీబీ) వ్యాధి నిర్మూలన, తీవ్రత, ఎటువంటి లక్షణాలను కలిగి ఉంటుందని వస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ మండలం అవంతిపురం గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన అలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మొయిద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫీ కల్పించారు. వ్యాధి నిర్మలన గురించి తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్ఇ శ్యాంసుందర్ రెడ్డీ, సూపర్ వైజర్ మంగమ్మ, ఎంఎల్హెచ్పి శిరీష, హెచ్ఇ సత్యనారాయణ,ఎస్టిఎల్ఎస్ నాగిరెడ్డి , ఎఎన్ఎం ప్రేమలత ,ఆశా వర్కర్ అధిలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలలో పాలకుల వక్రబుద్ధి మార్చాలని వినాయకునికి ఎస్ఎఫ్ఐ వినతి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 30:-** మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రకాష్ నగర్లో వినాయకుని విగ్రహానికి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఎం.జగన్నాయక్ మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వేంటనే. విడుదల చేస్తామని వక్ర బుద్ధి తో మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ నాయకుల వక్ర బుద్ధి మార్చాలని వక్రతుండాయకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ , సంక్షేమ హస్టల్ విద్యార్థుల మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని లేనిపక్షంలో వేలాది మంది విద్యార్థులను సమికరించి కాంగ్రెస్ ప్రభుత్వంపై చావోరేవో తెల్చుకుంటామని సెప్టెంబర్ 2న నల్లగొండ జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ఆందోళనలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో హర్షవర్ధన్ రెడ్డి తరుణ్ కార్తీక్ బాబు సాయి పాల్గొన్నారు

## ముసాయిదా ఓటర్ల జాబితాపై అఖిలపక్ష కమిటీ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 30:** ముసాయిదా ఓటర్ల జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలపాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాపర్తి భాస్కర్ తెలిపారు.పురపాలక కేంద్రంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లో వివరాలపై అఖిలపక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీలకు గాను ఓటర్ల సంఖ్య 27,497 కాగా ఇందులో 192వార్డులుగా విభజించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇందులో పురుషుల ఓట్లు 13733, మహిళల ఓట్లు 13764, ఉన్నాయని ఆయన తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితా ఇప్పటికే విడుదల చేస్తామని దానికి అనుగుణంగా పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశామని ఎలాంటి అభ్యంతరాలు ఉన్న నాయకులు తెలుపగలరని ఆయన వారిని కోరారు. కార్యక్రమంలో వీరితో పాటు ఎం.పీ .ఓ. మాజిద్, సీనియర్ అసిస్టెంట్ అపర్ణ,, నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుపాక మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకులుసామ మధుసూదన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, సిపిఎం మండలం నాయకులు మంచాల మధు, , టిడిపి మండల అధ్యక్షులు మీసాల నరసింహ, నాయకులు తోట బాబు, చింతల ఉపేందర్, నోముల యాదిరెడ్డి, బిరెడ్డి సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న భీమారం రోడ్డు





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 30:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోని అధ్వాన్నంగా మారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న మిర్యాలగూడ -భీమారం - సూర్యాపేట రోడ్డుపై స్పందించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎట్టకేలకు మరమ్మతులు చేయించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో సమస్యగా ఉన్న మిర్యాలగూడ -భీమవరం- సూర్యాపేట రోడ్డు వర్షాకాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేయించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
ఆదివారం
31 । ఆగస్టు । 2025




## మహిళలు ఆర్థికంగాబలపడితేనే దేశం అభివృద్ధి సాధ్యం

**జనగామ నవభూమి ప్రతినిధి** :మహిళలు ఆర్థిక%శీ%గాబలపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.భీమారం ఎంటి ఆర్ గార్డెన్స్లో నిర్వహించిన గీతాంజలి మహిళా డిగ్రీ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కార్య క్రమానికి వరంగల్ ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు అనుకున్నలక్ష్యాన్నిసాధించాలంటే దృఢమైన సంకల్పం, అంకిత భావంతో కష్టపడి పనిచేయా లన్నారు.ఆడపిల్లలుతలుచు కుంటేసాధించలేనిదేమీలేదన్నారుమహిళలు ఎవరిపైనా ఆధార పడకుండా ఉండాలంటే స్వయం సమృద్ధి సాధించాలన్నారు. దీని కోసంవిద్య,నైపుణ్యశిక్షణ,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పొందడంతో పాటు,సామాజికంగా, ఆర్థికంగాఎదుగుతారనితెలిపారు. అప్పుడు సమాజంలో ఎవరిపైనా ఆధారపడకుండా జీవించవచ్చుని మహిళలుఅన్నిరంగాల్లోరాణించి మహిళల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని అన్నారు.మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఆర్థికస్వావలంబన కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ప్రతిసంక్షేమ పథకం మహిళలకు లబ్ది చేకూరేవిధంగా ప్రవేశపెడు తుందన్నారు.మహిళలందరూ అన్నిరంగాల్లోముందుండిధైర్యంగా ఏసమస్య వచ్చినా ముందుకు నిలబడి పోరాడేతత్వం అలవర్చు కోవాలన్నారు. అంతేకాకుండా మహిళలు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధవహించాలనిఏసమస్య వచ్చినా ఆసమస్య పరిష్కారానికి ముందుంటానని ఎంపీ హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లీకేజీతో వృధా అవుతున్న తాగునీరు

### చర్యలు తీసుకోవాలి... సిపిఎం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 30:-** మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెం సెంటర్ ప్రక్కన వార్డు మొదటి వీధిలో మిషన్ భగీరథ మంచినీళ్లు పైపుల లీకేజీ అయి ప్రవహిస్తున్నది.దీనివల్ల పెద్ద గుంటలు పడి వాహనాలకు రాకపోకలకు పశువులు వెళ్లడానికి ఇబ్బంది ఏర్పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ గుంటలో రాత్రిపూట పడిన సందర్భాలు కూడా ఉన్నవి. మంచినీరు ఎక్కువగా వృధా అవుతున్నది, దాదాపు రెండు మూడు ఎకరాల పొలానికి సరిపోయే నీరు వృధా అవుతున్నదని అక్కడ ప్రాంత ప్రజలు చెప్తున్నారు. నీరు %జూ% బ్యాక్టీరియాతో కలుషితమై వ్యాధులకు గురయ్యే అవకాశం కూడా ఉన్నది. మిషన్ భగీరథ ఇంజనీర్లు, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి నీటి లీకేజీని అరికట్టి గుంటలను కూడా పూడ్చివేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి ఈదులగూడెం శాఖ కార్యదర్శి గాయం రమణారెడ్డి గారు, డివైఎఫ్ఐ నాయకులు అంజద్, భవన నిర్మాణ కార్మికుడు బాల, ధనుంజయ నాయుడు. సారు దుర్గారావు ప్రజలున్నారు

## ఘనంగా అర్బన్ బ్యాంక్ గణేష్ నిమజ్జనోత్సవం





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 30:** పురపాలక కేంద్రంలో శనివారం అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ త్రీ రాత్రోత్సవాలలో భాగంగా నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ,సీఈవో సీత శ్రీనివాస్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మేళతాళ మృగంధ ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా మధ్యన శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరితో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు ఏలే హరి శంకర్, సురపల్లి రమేష్, కొండమడుగు ఎల్ల స్వామి , సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, తూర్పునూరుశేఖర్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రచ్చశ్రీనివాస, సిబ్బంది శ్రీనివాస్, లోకేష్ , సతీష్, భాను,పాండు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఓటర్ జాబితాపై అభ్యంతరాలుంటే తెలపాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 30:-** ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఏమైనా ఉంటే వెంటనే తెలియ జేయాలని మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరికోరారు. శనివారం సాయంత్రం స్థానిక పరిషత్ కార్యాలయంలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో ఓటర్ జాబితాలో ఉంచామని పరిశీలించి అభ్యంతరాలుంటే వెంటనే తెలపాలని తుది జాబితా సెప్టెంబర్ 2న ఖరారు చేస్తారని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె. బసవయ్యాగౌడ్, మాజీ ఎంపిపి ఎస్కె జిందా, మాజీ సర్పంచ్ గుండు నరేందర్, జె. లింగయ్య, కె.జోష్ గౌడ్, బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు ఎం. సైదయ్య యాదవ్, పిసికె ప్రసాద్, కె. రవి, సిహెచ్ రవి, బిజెపి నాయకులు జె. రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడిఓ శర్మ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు, అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. ఎన్నికల సమయం కాబట్టి అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో కార్యాలయం సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు ఉన్నారు.



### కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న

## ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారు



**చిన్నంబావి ఆగస్టు 30 నవభూమి:** చిన్నంబావి మండల పరిధిలోని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ఉగ్ర నరసింహ మండల నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామన ఆరు గ్యారెంటీల పథకం అమలుపై ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ రైతులకు సకాలంలో ఎరువులు అందించలేని అసమర్థ ప్రభుత్వం అని, యూరియా, డిఎపి సకాలంలో రైతులకు అందించాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుండడం రైతులు పడుతున్న కష్టాలను చూడనీ లేని ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు పరుస్తామన్న ఆరు పథకంలో ఒక గ్యారెంటీ ఫ్రీ బస్సు మాత్రమే అమలు చేయడం. మిగతా ఐదు గ్యారెంటీలను తుంగలో తొక్కడం బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన మద్దతు ధరపై ఈరోజు వరకు రైతులకు సకాలంలో అందకపోవడం కూడా చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కేటాయించడం రాజకీయ నాయకులు వారి అనుచర గణానికి ఇవ్వడం చాలా బాధాకరమైన విషయమని ఈ సందర్భంగా తెలియజేశారు. చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల లీడర్లు, గ్రామ లీడర్లు, గ్రామాలలో పేద ప్రజలను గుర్తించి అ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించి వారికి న్యాయం చేయాలనీ బిజెపి పార్టీ తరఫున కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో వృద్ధాప్య పెన్షన్ 2000 నుంచి 4000 రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 20 నెలలు కావస్తున్న అయినా ఈ రోజు వరకు ఎలాంటి పెన్షన్ పెంచకపోవడం అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తున్న డబ్బులు అన్ని రోజు వరకు ఇవ్వకపోవడం కూడా ప్రభుత్వ లోపం అని అన్నారు. మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ మాట్లాడుతూ ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు గ్రామాలలో వరద మాయం కావడం జరిగింది. అయినా పట్టించుకునే పరిస్థితి లేదు కొన్ని పంటలు నాశనం కావడం జరిగింది వీటికి నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము. పలు గ్రామాలలో వీధిలైట్లు సరిగా వెలగడం లేదు పారిశుద్ధ్యం సరిగా చేయడం లేదు వీటి పైన మండల అధికారులు ఎంపీడీవో గారు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీ లు పర్యవేక్షణ చేసి తక్షణమే గ్రామాల్లో మురుగు కాలువలు, మురుగునీటి నిల్వలు, ఉన్న కాడ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్, పిచ్చి కారి చేసి, చెత్త చెదారం తొలగించి గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అంటురోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. 98 జీవో లబ్ధిదారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని కోరుతున్నాము. మాదాసి కురువలను ఎస్ సి జాబితాలో చేర్చి సర్టిఫికెట్ ఇవ్వాలి. మరియు వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతు చిన్నంబాయి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలోన తాహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కత్తి జానీ, సీనియర్ మండల నాయకులు ఉగ్ర నరసింహ, చిన్నమారు గ్రామ అధ్యక్షులు చాకలి రామకృష్ణ, వివిధ గ్రామాల మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అలుపెరుగని పోరాటయోధుడు

## సిపిఎం జాతీయకార్యదర్శి ఏచూరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(30)** బీఅలుపెరుగని పోరాట యోధుడు,అమరజీవి సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి ఆని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,ఎండీ.అబ్బాస్ కొని యాడారు.సిపిఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాంఏచూరిజయంతి ఉత్సవాలసందర్భంగాజిల్లాకమిటీ ఆధ్వర్యంలో శనివారం పూసల భవనంలో అహల్య అధ్యక్షతన భారత రాజ్యాంగం – ఎన్నికలు బిజెపి కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఓట్లతొలగింపుపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి భారత దేశ రాజకీయాల్లో విద్యార్థి దశ నుండి చనిపోయేంతవరకు ఐదు దశాబ్దాల పాటు దేశానికి పార్టీకి ఎన్నోసేవలుఅందించినమహానేత సిద్ధాంతకర్త విశ్లేషకులని ఆన్నారు మూడు సార్లు జాతీయ కార్యదర్శిగా రాజ్యసభలో కూడా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిలదీయడంతోపాటు దేశ అభివృద్ధికి అవసరమైనటు వంటి అనేక సలహాలు సూచనలు ఇచ్చి దేశ అభివృద్ధిలో తన పాత్ర పోషించిన మహానేత ఏచూరి ఆని ఆన్నారు.ఆమహానేత మరణంతో వామ ఉద్యమానికి అభ్యుదయ గాములకు దేశ ప్రజలకు నష్టమని ఆన్నారు.మహానేత ఆశయాలు ముందుకు తీసుకుపోవడం కోసం సిపిఎం దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్నదన్నారు.భారత ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం సామాజికన్యాయం ఈనాలుగు మూల స్తంభాలను బిజెపి ధ్వంసం చేస్తుందని విమర్శించారు.ప్రజల స్వేచ్ఛను అరిస్తుందని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసినటు వంటి గొప్ప నాయకుడు వీటిని కాపాడడం ద్వారానే భారత ప్రజా స్వామ్యం నిలబడుతుందని చెప్పడం జరిగిందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్నబిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక అవినీతిఅక్రమాలకుపాల్పడుతూ ప్రతిపక్షాల మీద దాడులు చేస్తూ ఎన్నికలకమిషన్ను సొంత సంస్థగా మార్చుకొని అక్రమ పద్ధతిలో ఎన్నికల్లో గెలిచే పద్ధతిని బిజెపి అనుసరిస్తుందన్నారు.రాబోయే కాలంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఉందని దీన్నిదేశ ప్రజలందరూ గమనించాలని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను పెద్దఎత్తునఎండగట్టాలన్నారు.వచ్చేజనవరిలో బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లోఅక్రమపద్ధతులలో గెలవడానికి బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు.ఏరాష్ట్రంలోఎన్నికలు%శీ%టే ఆరాష్ట్రంలో అవినీతికి పాల్పడి గెలుస్తుందని అన్నారు.నిరుద్యోగం పేదరికం అసమానతలు పెరుగుతుంటే దాన్ని పట్టించుకోకుండా ప్రజలపై భారాలను బిజెపి వేస్తూ పాలన కొనసాగిస్తుందన్నారు ఈకార్య క్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డిమాట్లాడుతూ,79యేండ్ల భారత స్వతంత్ర దేశంలో బిజెపి కేంద్రప్రభుత్వం దుర్మార్గమైనటు వంటి పద్ధతుల్లో ఎన్నికల్లో గెలవ డానికి ప్రయత్నిస్తుందన్నారు.గతంలో ఓట్లేసిప్రజలుప్రభుత్వాన్ని ఎన్నుకుంటే నేడు బిజెపి పార్టీ వ్యతిరేక ఓట్లను ఓటర్ లిస్ట నుండి తొలగించి అనుకూలమైన ఓట్లను ఓటర్ లిస్టులో ఉంచుకొని ఓట్లు వేసుకొని అక్రమ పద్ధతులు అధికారం నిలబెట్టుకుంటుందని ఈవిధానాన్ని వ్యతిరేకంగా ప్రజలందరూఉద్యమించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులురాపర్తిరాజు,సాంబరాజు,యాదగిరి,సింగారపురమేష్ రాపర్తి సోమయ్య, బొట్ల శేఖర్, జోగు ప్రకాష్,బెల్లంకొండ వెంకటేష్, పొత్కనూరి ఉపేందర్, కూడా నరేందర్, ఎండి అజారుద్దీన్, ఎండి షబానా, మునిగల రమేష్, బిట్ల గణేష్, శ్రీనివాస్,మండల కార్యదర్శిలు గంగాపురం మహేందర్, గుండెబోయిన రాజు మాచర్ల సారయ్య, ఇంటి వెంకట్ రెడ్డి, సాధంరమేష్,బొడ్డుకరుణాకర్ తూటి దేవదానం, తదితరులు పాల్గొన్నారు

### పాలకుర్తిలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని

## ఎంఆర్ఓకి బీజేపీ వినతిపత్రం

◆ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 30:**జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరుతూ,శనివారం పాలకుర్తి ఎమ్మార్వోకి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ,,ఇప్పటివరకు పాలకుర్తికి విద్యా రంగంలో అన్యాయం జరిగిందని,గత ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయకుండా పక్క మండలాలకు తరలించాయని దొంగరి మహేందర్ విమర్శించారు.పాలకుర్తి విద్య పరంగా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణమే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.లేదంటే బీజేపీ మండల పార్టీ తరుపున ఎలాంటి ఉద్యమానికైనా సిద్ధమని తెలిపారు.పాలకుర్తిలో స్థలం లేనట్టుగా చెప్పడం కూడా సరికాదని, అందుకే ఎమ్మార్వోకు కూడా వినతి పత్రం అందించామని, ఎంఆర్ఓ ప్రభుత్వ స్థలం చూపెట్టాలని కోరినట్లు చెప్పారు.స్థలం లేదంటే అవసరమైతే రైతులు స్వచ్ఛందంగా స్థలాన్ని ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.పాలకుర్తి విద్యారంగ అభివృద్ధి కోసం ప్రజలు, రైతులు, ప్రతి ఒక్కరు కూడా రెడీగా ఉన్నారని చెప్పారు. పాలకుర్తిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయకుంటే ఉద్యమానికి వెనుకాడబోమని తెలిపారు.మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి అధికారులకు కలిసి వినతిపత్రం అందిస్తామని,ఇది ఆరంభం మాత్రమేనని చెప్పారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలం విషయంలో నిర్ణయం మారకపోతే వదిలే ప్రసక్తే లేదని,పాలకుర్తిలో అందరి భాగస్వామ్యంతో గట్టిపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మారం రవి కుమార్ మాట్లాడుతూ,, పాలకుర్తి ప్రజలు విద్యా పరంగా ఎప్పటి నుంచో వెనుకబడ్డారని, ఇప్పుడు మరోసారి అన్యాయం జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం ప్రజల న్యాయబద్ధమైన డిమాండ్ ను ప్రభుత్వం పట్టించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు దేవరాజు, సోమేశ్వర్,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## చెందిప్ప శ్రీ బ్రహ్మ సూత్ర మరకత శివలింగంపై సూర్యకిరణాలు

**శంకర్పల్లి-నవభూమి ఆగస్టు 30:** శంకర్పల్లి మండల పరిధిలోని చందిప గ్రామ శివారులో 11వ శతాబ్దపు శ్రీరాముడు ప్రతిష్టించిన పురాతన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఉదయం సూర్య దినాలు పద్దాయి సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి కి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి సూర్య కిరణాలు పాడడం చాలా అరుదు ఆలయ నిర్వహణ చెబుతున్నారు

## ఉపాధ్యాయుల మేళా పాఠశాలల్లో అమలు చేయాలి




**సిరిసిల్ల ఆగస్టు 30 నవభూమి బ్యూరో:**స్థానిక రాజన్న సిరిసిల్లాలోని మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల చేత టీ ఎల్ ఎం మేళా గీతనగర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినామని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లోకిని తెలిపారు.ఈ మేళాను ఉద్దేశించి లోకిని మాట్లాడుతూ మేళాలో ప్రదర్శించిన మోడల్స్ అన్ని తమతమ పాఠశాలల్లో ఉపయోగించి విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు రాబట్టచ్చుని , నాణ్యమైన బోధనకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నడిపించాల్సిన అవసరం ఉందని, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం తెలిపారు.ఎంఈవో దూస రఘుపతి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ప్రస్తుతం మంచిగా పని చేసి సత్ఫలితాలు సాధిస్తున్నారని దానికి నిదర్శనం మండలంలో అన్ని పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ చూపిస్తుందన్నారు. ఉపాధ్యాయులు మేళాలో అతి ఉత్సాహంతో పాల్గొన్నారని భవిష్యత్తులో సిరిసిల్ల మండలం పేరు నిలబెట్టాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అతిథులు,ఆర్పీలు, ఉపాధ్యాయులు , తన్నీరు పద్మజ, పల్లవి, వివిధ పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి కలెక్టర్ ఆర్థిక చేయూత

### క్యాన్సర్ రోగికి ఆర్థిక సహాయం

### ఇద్దరికి కలిపి రూ. 1,75,000 అందజేత



**సిరిసిల్ల ఆగస్టు 30 నవభూమి బ్యూరో:** చిన్నారి వైద్యానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థికంగా చేయూతను అందించారు. సిరిసిల్లలోని శివ నగర్ కు చెందిన వేముల మధు దంపతులకు కవలలు (కొడుకు, కూతురు) జన్మించారు. అనారోగ్య సమస్యతో కూతురు ఆసుపత్రిలో మరణించారు. కొడుకు హైదరాబాద్లోని దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. తమ కొడుకు వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వేముల మధు కలెక్టర్కు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.చిన్నారి వైద్యానికి రూ. 50 వేల చెక్కును జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. చిన్నారి చికిత్సకు భరోసా ఇచ్చారు.క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం సిరిసిల్ల పట్టణానికి చెందిన బోనాల వెంకటేష్ క్యాన్సర్తో బాధపడుతున్నాడు. తన వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వెంకటేష్ విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ ...బోనాల వెంకటేష్ వైద్యానికి రూ. 1,25,000 ఆర్థిక సహాయం అందజేశారు. తమ బాధను అర్థం చేసుకొని ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు చిన్నారి, క్యాన్సర్ రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటరు లిస్ట్ ను సవరించాలని ఎంపిడివోకు ఫిర్యాదు



**రామగిరి, ఆగస్టు 30 (నవభూమి న్యూస్):**రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయితీ పరిధిలో ఓటరు లిస్ట్ ను సవరించాలని శనివారం ఎంపిడివో బద్రి శైలజరాణికి తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఫిర్యాదు చేశారు. ఓటరు లిస్ట్ లో వార్డ్ వారీగా సరిగ్గా పేరు లేవని ఆమె తెలిపారు. వార్డ్ వారి గా పేర్లు సరిచేయాలనీ ఆమె కోరారు. మృతి చెందిన వారిని తొలగించాలని ఆమె కోరారు.

## వినాయక అన్నదానంలలో పాల్గొన్న మాజీ సర్పంచ్

**రామగిరి, ఆగస్టు 30 (నవభూమి న్యూస్):** రామగిరి మండలం రత్నాపూర్, రాంనగర్, పన్నూరు గ్రామాలలో జరిగిన వినాయక అన్నదానాలలో పూజలలో శనివారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పాల్గొన్నారు. రత్నాపూర్ పల్లె మీద, రాంనగర్ ప్రధాన రహదారిలో, పన్నూరు యాదవ సంఘం వినాయక మండపంలో జరిగిన వినాయక పూజలలో ఆమె పాల్గొన్నారు. ఈ ప్రాంతము సుభిక్షంగా ఉండాలని, అందరిపై దేవుని కరుణ ఉండాలని కోరుకోవడం జరిగింది.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి





**కాటారం,ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అర్బన్ రెసిడెన్షియల్ బాలికల హాస్టల్ లో శనివారం రోజున కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు,కాటారం ఎస్ఐ శ్రీనివాస్ లు సందర్శించి తనిఖీలు నిర్వహించారు.హాస్టల్ నిర్వహణ,పాఠశాల సిబ్బందికి సంబంధించిన పలు రికార్డు లను క్షుణ్ణంగా పరిశీలించారు.తరగతి గదులు, వంటశాల,డైనింగ్ హాల్,హాస్టల్ చుట్టూ ప్రక్కల పరిసరాల పరిశుభ్రత పట్ల కలియ తిరుగుతూ పరిశీలించాడు.పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది విద్యార్థుల పట్ల,కళాశాల పట్ల చూపెడుతున్న సమిష్టి కృషి పై సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ నిర్వహణలో ఇంకా మెరుగుదల కోసం పాఠశాల ప్రిన్సిపల్ కు,సిబ్బంది కి కొన్ని సూచనలు సలహాలు సూచించారు.తరగతులు బాగా జరుగు తున్నాయా,భోజనం బాగుంటుందా,మినరల్ వాటర్ ఇస్తున్నారా,ఉపాధ్యాయులు ప్రతిరోజూ హాజరవుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.వంటశాలలో తనిఖీలు నిర్వహించి వండిన వంటలను తనకీలు నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అద్దూరి బాబు,కాటారం ఎస్ఐ శ్రీనివాస్,పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు అందజేసిన జిల్లా పర్యాటక శాఖ అధికారి

### కల్వరాల నరసింహా



**వీపనగండ్ల, ఆగస్టు 31 నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన మధుగని రమదేవి భర్త తంగేడీ కురుమయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహా 22,500 రూపాయల విలువైన సీఎం సహాయనిది చెక్కును జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు క్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకోట భాస్కర్, పోచమోని తిరుపతయ్య, మండ్ల రాముడు,పోచమోని మల్లేష్ యాదవ్,తడకల కృష్ణయ్య,కొల్లాపూర్ తాలూకా సోషల్ మీడియా కోఆర్డినేటర్ భరత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చూడాలి: కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట-నవభూమి:** వరద నీటి ప్రవాహ ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా చూడాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పోలీసు సిబ్బందికీ ఆదేశించారు. శనివారం వనదుర్గా ప్రాజెక్ట్,వంతెన, వనదుర్గమ్మ ఆలయ పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. వనదుర్గమ్మ దర్శనానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. నది ప్రాంతం వైపు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ,పోలీస్,దేవాదాయ శాఖ సిబ్బంది కీ సూచించారు. సింగూరు ప్రాజెక్టు నుండి భారీగా నీరు దిగువకు వదులుతున్న సమయంలో మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.ల

## కల్వరాలలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజల తీర్మానం తహసిల్దార్‌కు అందజేత



**వీపనగండ్ల, ఆగస్టు 31 నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కల్వరాల గ్రామ ప్రజలు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ వరలక్ష్మి కు గ్రామ ప్రజలు తీర్మానం చేసిన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి నరసింహ మాట్లాడుతూ,,, తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ బ్యాంకు ఏర్పాటు చేయాలి తీర్మానం చేసుకోవాలని గ్రామ ప్రజలను కోరగా గ్రామ ప్రజలు యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. బ్యాంకు ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ భరత్ చారి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి: జిల్లా వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ

**వీపనగండ్ల, ఆగస్టు 31నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా నోడల్ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ నెలవారి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ,,, ఉప కేంద్రాల లక్ష్యాలను పూర్తి చేయాలని, లక్ష్యాలను పూర్తి చేయని సిబ్బంది వెంటనే పూర్తి చేయాలని అన్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తప్పకుండా అమలు చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డాక్టర్ హేమవర్ధన్,కరుణ శ్రీ, భాగ్యశ్రీ,కవిత, మౌనిక,కలమ్మ,విజయ కుమారి,సూపర్వైజర్స్, ఏ.ఎన్.ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



**జనగామ నవభూమి ప్రతినిధి:** పట్టణ అభివృద్ధిలో అందరు కలసికట్టుగా భాగస్వాములు కావాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,బసుక.శివరాజ్ యాదవ్ పిలుపునిచ్చారు.మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా నియమితులైన దమ్మట్ల మహేశ్వర్ రెడ్డిని వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలుతెలిపారు. ఈసందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, పట్టణంలో ప్రధానమున్సిపాలిటీని అభివృద్ధి చేసే విధంగా ప్రజా ప్రభుత్వంలో మన అందరం భాగస్వాములు కావాలని కోరారు.అదే విదంగా పట్టణంలో పరిశుభ్రత, శానిటేషన్, డ్రైనేజ్ వీధి దీపాల గురించి కమిషనర్కు క్లుప్తంగా చర్చించడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు చెంచారపు.బుచ్చి రెడ్డి,,మాజీ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి,మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రాంచందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు,మాజీ కౌన్సిలర్లు బోట్ల శ్రీనివాస్,మంత్రి సుమలత శ్రీశైలం,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపుకరుణాకర్ రెడ్డి,వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి సంజీవి రెడ్డి మచ్చ ప్రవీణ్,విజయ్ కుమార్ ,గంగుల మల్లారెడ్డి, కడారు ప్రవీణ్ కుమార్, ఎండీ ముజ్జు,మిద్దేపాక స్టాలిన్, గదేపాక్ ప్రసాద్, ఎండి కమల్, బూరెల్లి సిద్ధులు, బుష పర్వతాలు,నోముల సోమయ్య, ఉలెంగుల్ల మధు,ఉలెంగుల్ల శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత,మైనారిటీ నాయకులు ఇస్మాయిల్,నాయకులుతుపాకుల రాములు,రఘు,అండాలు, రాజు, అరవింద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టా పేరుతో భూములు లాక్కుంటే తరిమి కొడదాం



**మహాముత్తారం ఆగస్టు30 నవభూమి:** మహాముత్తారం మండలం లోని నిమ్మగూడెం గ్రామానికి సంబంధం లేని ముక్తేదారు జగన్నాధ రావు నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారి వారి బంధువుల పేర్ల పై గిరిజనులను తెలియకుండా 1956 సంవత్సరంలో 600 ఎకరాల భూమిని పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాల ద్వారానే భూమిని సాధించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. నిమ్మగూడెం గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించి మాట్లాడారు. ఈ భూమిలో నిమ్మగూడెం గ్రామానికి చెందిన గిరిజన, హరిజన, బలహీన వర్గాలకు చెందిన రైతులు భూమిని సాగు చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వారి పట్టాలను రద్దుచేసి ముఖ సర్వే చేసి ఇక్కడ ప్రజలకు పట్టాలు అందించాలని అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ.. ప్రజల ఆర్థిక పరిస్థితులు చూసి కొంతమంది మాజీ నక్సలైట్లు రంగ ప్రవేశం చేసి తెల్ల కాగితాలపై సంతకాలు చేయించుకొని డబ్బులు పంచుతున్నారని మీ పద్ధతులను మార్చుకోకుంటే ప్రజాక్షేత్రంలో గెలుచుకుంటామని కిరణ్ పేర్కొన్నారు. కొంతమంది నిమ్మగూడెం గ్రామానికి చెందిన మధ్యవర్తులను డబ్బు ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆలోచన చేయాలని నీతో పలికారు. ఆదివాసి హక్కుల సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అయిత బాపు మాట్లాడుతూ.. కొమరం భీమ్ అంబేద్కర్ వారసులమని నిమ్మగూడెం వాసులు గత భూ పోరాటంలో భూ కబ్జా చేసిన ఆంధ్ర వారిని తరిమికొట్టిన చరిత్ర ఈ గ్రామానికి ఉందని గత చరిత్రను మర్చిపోకుండా భూమినీ మన నుండి లాక్కుని ప్రయత్నం చేస్తున్న వారిని తరిమికొట్టే పరిస్థితి నెలకొందని ఆయన వివరించారు. గతంలోనే 28 మంది ఆదివాసులపై పోలీసులు కేసులు పెట్టారని నేడు కూడా నలుగురు పై కేసు పెట్టి బెదిరిస్తున్నారని కేసు పెట్టిన ఆజ%శ్రీ%నగర్ గ్రామానికి చెందిన వారు కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు. ఇక్కడ ప్రజల నుండి భూమి లాక్కునే ప్రయత్నం చేస్తున్న కుట్ర దారులైన ముత్తారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులను సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని 1956 లో అక్రమ పట్టాలను చేసుకున్న వారి పేర్లపై పట్టాలను రద్దు చేయించి, ముఖ సర్వే చేయించి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రామగిరి రాజు, తెలంగాణ రైతు పోరాట వేదిక అధ్యక్షులు రమేష్ తో పాటు గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుతా

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

◆ వేద పాఠశాల అభివృద్ధి కోసం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం



**కల్వకుర్తి,ఆగస్ట 30,నవభూమిన్యూస్:-** కల్వకుర్తి నియోజకవర్గ పర్యటనలో బాగంగా తలకొండపల్లి మండలంచుక్కాపూర్ గ్రామం శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డి.దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,తదనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగాఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాలను



సందర్శించిన సుంకిరెడ్డిమాట్లాడుతూ..మన ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో బాగంగా వేద విద్య పాఠశాలలు చాలా అవసరమని,వాటి పునర్నిర్మాణాలు మన బాధ్యత,చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ.3,00,000/-(మూడు లక్షలతో) గ్రానైట్ వర్క్ పూర్తి చేస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగావేద పాఠశాల ఫౌండర్ వెంకటేశ్వర శర్మ గారు మాట్లాడుతూ..నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గొప్ప దేవాలయాల పునర్నిర్మాణాలకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తూ,ధర్మ రక్షణకు కృషిచేస్తున్న సుంకిరెడ్డి మా వేద పాఠశాలను సందర్శించి అభివృద్ధికి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,వారు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.అలాగేగ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోఆలయ ఫౌండర్ వెంకటేశ్వర శర్మ గారితో పాటు,గ్రామస్తులు పోచయ్య,కృష్ణయ్య,నరసింహ,మల్లయ్య,వెంకటయ్య,యాదయ్య,జంగయ్య,కృష్ణయ్య,అశోక్,శ్రీను ,సిద్దు, వీరయ్య, మల్లయ్య, శ్రీనివాస్,బాలయ్య,చంద్రయ్య,నవీన్,శివ,రాజేష్ ,లక్ష్మయ్య,దశరథం తదితరులు పాల్గొన్నారు.

# నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతా రెడ్డి



**నేరేడుచర్ల ఆగస్టు30 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం రాహుల్ గాంధీ, మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను బలంగా ఖండిస్తూ, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారి పిలుపు మేరకు, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్ల శ్రీలతరెడ్డి నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి నిరసన కార్యక్రమంలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, ప్రధాన సెంటర్లో స్లోగన్స్ ఇస్తూ రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా శ్రీలత రెడ్డి మాట్లాడుతూ,రాహుల్ గాంధీ మోడీ తల్లి పట్ల చేసిన అవమానకరమైన, అనుచితమైన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా, అలాంటి వ్యాఖ్యలు ఆడవారి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం మర్యాద కాదని తీవ్రంగా విమర్శించారు.భారతీయ సంస్కృతిలో స్త్రీని గృహలక్ష్మిగా, మాతృదేవోభవ అని పూజిస్తారు. అటువంటి ఆడవారి గౌరవాన్ని కించపరచడం దేశ ప్రజల భావజాలానికి అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆడవారిని తక్కువ చేసి మాట్లాడే వాడికి సమాజంలో స్థానం ఉండకూడదని, రాజకీయ నేతగా ఉన్న రాహుల్ గాంధీ కనీస మర్యాదలు పాటించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ఇట్టి కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొణతం.నాగిరెడ్డి, పాలకవీడు అధ్యక్షులు రమవత్ నర్రి నాయక్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్దనబోయిన విజయ్,సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్,బాల వెంకటేశ్వర్లు, మావిడి.సత్యం,ఉపాధ్యక్షులు బైరెడ్డి బక్కి రెడ్డి,జూలూరి అశోక్,కాంపెల్లి.నారాయణ రెడ్డి,గంధం.శావయ్య,అంబటి.నాగేశ్వరావు,, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్రెడ్డి ,కాలం.నాగయ్య,పల్లెపంగ వీరబాబు,జిల్లా నాయకులు తాళ్ల.నరేందర్ రెడ్డి, ఆకుల జగతయ్య,నాయకులు,కడారి ఎల్లయ్య,శేషగిరి, మట్టా రెడ్డి, రాము,బుస్సా విమల,చేపూరి. కృష్ణవేణి,మెట్టు మధు,రమణా చారి,బైరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి,ఆఫీస్ ఇంచార్జి దేవిరెడ్డి.నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం,అన్నదాన కార్యక్రమం నిర్వహించిన డాక్టర్లు వైద్య బృందం





**వీపనగండ్ల ఆగస్టు 31 నవభూమి:** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రతిష్టించిన వైద్యగణపతికి ఆసుపత్రి సిబ్బంది ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక అలంకరణలు, నైవేద్యాలు, హారతులు నిర్వహించి గణనాథుని ఆశీర్వాదం పొందారు.ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హేమవర్ధన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బందికి అన్నప్రసాదాన్ని అందజేశారు. గణనాథుని కృపతో అందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని డాక్టర్ హేమవర్ధన్ ఆకాంక్షించారు. అనంతరం గణపతి నిమజ్జన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది, స్థానిక గ్రామస్తులు, రోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఊరేగింపుగా వైద్యగణపతిని తీసుకువెళ్లి భక్తి శ్రద్ధల మధ్య నిమజ్జనం చేశారు.నిమజ్జనం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఆసుపత్రి సిబ్బంది కృషి ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో సిహెచ్సి మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, పీహెచ్సీ మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేందర్, హెల్త్ అసిస్టెంట్ రాజేందర్, జహంగీర్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి మార్గంతోనే శాంతి సౌభ్రాతృత్వం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:** భక్తి మార్గం తోనే సమాజం లో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డు లో గల అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథునికి ఆర్డీఓ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 3000మందికి అన్నదాన కార్యక్రమం స్వయంగా వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజం లో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గం లో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు.అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కాటారం,ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి గ్రామంలోని కామిడి మల్లక్క గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా శనివారం రోజున మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ మల్లక్క ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కొన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, పంతకాని సదువలి,నరివేద్ది శ్రీనివాస్,మెడిగడ్డ దుర్గారావు,కామిడి ప్రమోద్, గాజుల విక్రమ్ కుమార్, కొండపర్తి మురారి,తూటి మనోహర్, జిమ్ముడ వంశీ,సోదరి తిరుమల్, అన్నావేన ప్రదీప్ మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్
ఆదివారం
31 । ఆగస్టు । 2025

# పౌర హక్కుల దినోత్సవంపై నిర్లక్ష్యం తగదు



**కాటారం,ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదని సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నాడు.మండల కేంద్రంలో శనివారం రోజున శ్రీకాంత్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవ వేడుకల్లో అధికారులు పూర్తి నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తున్నారని,ఎస్సీ,ఎస్టీ,బీసీ సామాజిక వర్గాల్లో సామాజిక వెలివేతలకు,అంటరానితనాన్ని దూరం చేసేందుకు సమానత్వాన్ని పెంపొందించడంలో పౌర హక్కుల దినోత్సవం ఉపయోగపడుతుందని అన్నారు.సామాజిక కుల సంఘాలను,ప్రజా సంఘాల ను ఇన్వాల్వ్ చేస్తూ నిర్వహించాల్సిన పౌర హక్కుల దినోత్సవం పూర్తిగా వెలివేతకు గురైందని ఆరోపించాడు.పౌర హక్కుల దినోత్సవం పై అధికారులకు ఏ మాత్రం బాధ్యత లేదని,ఏదో నామ మాత్రంగా చేస్తున్నామంటే చేస్తున్నాం అని,నలుగురు వ్యక్తుల తో సంతకాలు తీసుకుని కొంత మంది అధికారులు పాల్గొని పౌర హక్కుల దినోత్సవం జరిపామని ఫోటోలు దిగుతూ చేతులు దులుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.మండల కేంద్రంలో పౌర హక్కుల దినోత్సవం నిర్లక్ష్యానికి కారణ మైనటు వంటి వారిపైన తక్షణ చర్యలు తీసుకుని,పూర్తి స్థాయిలో గ్రామాలను ఎంచుకుని ముందు రోజు సమాచారం ఇచ్చి ప్రజలను సమీకరించి పౌర హక్కుల దినోత్సవం నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఒక ప్రకటనలో తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొడ్డు స్మరన్,నాయకులు తరుణ్,రవి,శ్యాం,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలోనే ఉద్యమ కారుల హామీలను అమలుచేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధి:**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు మెనెఫెస్టిలో ప్రభుత్వం ఇచ్చినహామీలనుఅసెంబ్లీ.సమా వేశాల్లోనే నెరవేర్చాలని ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుగులోతు.రాములు నాయక్ (దేవ్ సింగ్) కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లోనేతెలంగాణ ఉద్యమ కారులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని భావిస్తున్నానని కష్టకాలంలో ఉద్యమకారులను ఆదుకొని సహాయం చేయగలరని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నానని తెలిపారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్



**కాటారం,ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం దేవరాంపల్లి గ్రామంలో శనివారం రోజున తెనుగు వాడలో ఏర్పాటు చేసిన వినాయకుని దగ్గర జనగాం రాజబాపు,భాస్కర్ లు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జక్కు రాకేష్,కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,పంతకాని సదువలి, నరివెద్ది శ్రీనివాస్,మెడిగడ్డ దుర్గారావు,అన్నవేన ప్రదీప్, అన్నవేన రవీందర్,కామిడి ప్రమోద్,తూటి మనోహర్,గాజుల విక్రమ్ కుమార్, జిమ్మిడా వంశీ, కొండపర్తి మురహరి,సోదరి తిరుమలేష్,చిగురు సమ్మయ్య,కట్కమ్ సదయ్య,కట్కమ్ మాధవరెడ్డి, దోమ రాజేందర్,దుర్గం సాగర్ అన్నవేన అజయ్, శనిగరం సాగర్ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(30)** విద్యార్థులు విద్యలో రాణించి ఉత్తమమైన ఫలితాలను సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్,(స్థానిక సంస్థలు)ఇన్చార్జి విద్యాశాఖాధికారి,పింకేష్ కుమార్ కోరారు.శనివారం జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖఅధికారి జిల్లా పరిషత్ హైస్కూల్నుఆకస్మికతనిఖీచేశారు.స్కూల్ రికార్ట్స్ పరిశీలించారు. ఉపాధ్యాయులహాజరువిద్యార్థుల నమోదును అడిగి తెలుసు కున్నారు.అధికారులతో పర్యవేక్షిస్తూ పాఠశాల ఆవరణ వంటగదిలను సందర్శించి పరి శుభ్రతను పరిశీలించారు. వృధా సామాగ్రిని తొలగించాలని ఆదేశించారు.తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల సమార్థ్యాన్ని పరీక్షించారు.పిల్లలసదుపాయాలో ఏమైన ఇబ్బందిఉందా? అనిఅడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ మెటీరియల్, స్పోర్ట్స్ రూమ్, లైబ్రరీ బుక్స్ షెల్ఫ్ మొదలైనవి పరిశీలించారు.ఆర్వో ప్లాంట్ సక్రమంగా పంచేస్తుందా?అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్న యూనిఫారాలు, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలపై దృష్టి పెట్టాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు, ఎంపిడిఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

### పదవ తరగతిలోఉత్తమ మార్కులు పొందాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి:** అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.విద్యార్థి దశ చాలా కీలకమైనదని ఇప్పుడు ఎంత కష్ట పడితే అంత మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు శనివారం లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్లలోని జడ్పీ హై స్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరును పరిశీలించిన అనంతరం పదవ తరగతి, ప్రిప్రైమరి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.ప్రి ప్రైమరీ తరగతిలోకి కలెక్టర్ వెళ్ళి బోర్డు మీద ఉన్నపదాలను విద్యార్థులకు భోదించి వారితో చదివించారు అలాగే వారి అభ్యాసన సామర్థ్యలను పరిశీలించారు.ఏరోజూ పాఠాన్ని ఆరోజు పూర్తిగా వచ్చేంత వరకు నేర్చుకోవాలని విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు మెరుగయ్యేవిధంగా ఉపాధ్యాయులభోదనఉండాలని అన్నారు.అనంతరం పదవ తరగతిలోకి కలెక్టర్ వెళ్లి ఎలా చదువుతున్నారని వీక్లా ఉన్న సబ్జెక్ట మీద ఎలా ఫోకస్ పెడు తున్నారని అడిగితెలుసుకున్నారు బాగా చదవాలని ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకుంటే ఫైనల్ పరీక్షల్లో మంచి మార్కులు వస్తాయన్నారు.అలాగే భోజనం బాగుంటుందా?మెనూ ప్రకారం పెడుతున్నారా?అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం

# మండల స్థాయి క్రీడలు,సెలక్షన్స్




**నేరేడుచర్ల ఆగస్టు30 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం మండల స్థాయి క్రీడలు, సెలక్షన్స్ పిఎంశ్రీ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల నందు ఈరోజు సాయంత్రం ఘనవేడుకలమధ్య ముగిశాయి మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ,ఆటల పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు భోజన సదుపాయము మరియు బహుమతులు అందించి ప్రోత్సహించిన దాత మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి జడ్.పి.హెచ్.ఎస్ పెంచికలదిన్నె ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు జెడ్పిహెచ్ఎస్ సోమారం ప్రధానోపాధ్యాయులు టి రవీందర్ రెడ్డి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని క్రమశిక్షణ విజ్ఞాన సమపార్జనకు దోదపడతాయని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని క్రీడాకారులను కోరారు అండర్ 17 బాలుర వాలీబాల్ క్రీడలో ప్రధమ బహుమతి జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల ద్వితీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ దిర్శించర్ల కబడ్డీ క్రీడలో ప్రధమ బీసీ గురుకుల రామాపురం ద్వితీయ జడ్.పి.హెచ్.ఎస్ పెంచికల్ దీన్నె కో కో నందు ప్రధమ బీసీ గురుకుల ద్వితీయ పెంచికల్ దీన్నె విద్యార్థులు పొందగా అండర్ 17 వాలీబాల్ బాలికల విభాగంలో ప్రధమ జడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల కబడ్డీ క్రీడ నందు జడ్పిహెచ్ఎస్ సోమవారం ద్వితీయ జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దీన్నె గెలుపొందగా కో కో నందు ప్రధమ బీసీ గురుకుల ద్వితీయ జడ్పీహెచ్ఎస్ సోమవారం విద్యార్థులను గెలుపొందారు ఇక అండర్ 14 బాలురవిభాగంలో వాలీబాల్ ప్రధమ జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల ద్వితీయ సోమవారం కబడ్డీ నందు ప్రధమ జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల ద్వితీయ బిసి గురుకుల విద్యార్థులు కో కో నందు ప్రధమ బీసీ గురుకుల ద్వితీయ జడ్పీహెచ్ఎస్ సోమవారం గెలుపొందారు బాలికల విభాగంలో వాలీబాల్ ప్రధమ జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల ద్వితీయ జడ్పిహెచ్ఎస్ దర్శించారు కబడ్డీ నందు ప్రధమ బీసీ గురుకుల ద్వితీయ జడ్పీహెచ్ఎస్ సోమవారం కోకో నందు ప్రధమ బిసి గురుకుల ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ సోమవారం విద్యార్థులు గెలుపొందారు ఎస్ జి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం యాదగిరి పీడీలు డి ఏసు పాదం బి శ్రీనివాస్ కె భాస్కర్ అశోక్ ప్రియదర్శిని అరుణ ఉపాధ్యాయులు ఎస్ అనిల్ కుమార్ ఎల్ గోపయ్య కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సోషల్ మీడియాలో హెడ్ కానిస్టేబుల్

# యాదగిరిపైన వచ్చిన వార్తలు అవాస్తవం



**పెన్‌పహాడ్ ప్రతినిధి ఆగస్టు 30(నవభూమి):** మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో జరిగిన ఒక ఘటన సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం అవుతూ, ప్రజల్లో చర్చనీయాంశమైంది. హెడ్ కానిస్టేబుల్ యాదగిరి మద్యం మత్తులో విచారణకు వచ్చాడు అంటూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది. అయితే ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని బహుజన నాయకులు రణపంగా శ్రవణ్ అన్నారు.శుక్రవారం అనాజిపురం గ్రామంలో వ్యవసాయ భూమి పైపులైన్ ధ్వంసం చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై విచారణ కోసం హెడ్ కానిస్టేబుల్ యాదగిరి అక్కడికి వెళ్లారు. కానీ విచారణ నిర్వహించకుండా, పక్కనే ఉన్న రాయిపై కూర్చొని తూలుతున్నట్లు కనిపించడం వల్ల కొందరు ఆయనపై అనుమానం వ్యక్తం చేశారు. ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసి, మద్యం మత్తులో ఉన్నాడు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.దీంతో ఆ వీడియో తక్షణమే వైరల్‌గా మారింది. కొందరు యాదగిరిపై విమర్శలు గుప్పిస్తే, మరికొందరు పోలీసుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ గోపికృష్ణ వివరణ కోరగా.. హెడ్ కానిస్టేబుల్ యాదగిరి గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. శరీర బలహీనత కారణంగా రాయిపై కూర్చున్నారని, మద్యం మత్తులో ఉన్నాడన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని స్పష్టం చేశారు.ఆరోగ్యం బాగాలేక టాబ్లెట్లు వేసుకోవడంతో అవి ఓవర్ డోస్ అయ్యి అలా ప్రవర్తించాడని ఆయన తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వార్తలను నిజమని నమ్మకండని యాదగిరి విధి నిర్వహణలో చానా పటిష్టంగా ఉంటారు అని న్యాయం వైపు తను నిలబడతాడు అని... ఎన్నో ఏండ్లుగా విధి నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా న్యాయ రక్షణ కూడా పనిచేశాడు అని రణభంగా శ్రవణ్ కొనియాడారు కొందరు కావాలని తప్పుదోవ పట్టే వార్తలు రాస్తూ అతను నుంచి బ్లాక్మెయిల్ రూపంలో డబ్బు వసూలు చేయాలని ఆ ఫలితం విఫలించడంతో ఈ వార్త బయటకు వచ్చిందని ఆయన అన్నారు తప్పుడు వార్తలు రాసిన విలేకరుకు ఉన్న పూర్తి ఆధారాలు మరియు డాక్యుమెంట్లను వెరిఫై చేసి తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ వారికి తెలియజేశారు.... రాబోయే రోజులలో ఇలాంటి సంఘటనలు చేస్తే తక్షణ చర్యలు తీసుకునే విధంగా పోలీసు వ్యవస్థ రూపుదిద్దుకోవాలని ఆయన కొనియాడారు జర్నలిజం అంటే సమస్యను పునరుద్ధించే విధంగా కాకుండా పరిష్కార దిశగా కొనసాగించాలని ఆయన అన్నారు.

# నేరేడుచర్లలో గణనాధునికి సాంస్కృతిక కార్యక్రమాలు శోభాయాత్ర,నిమజ్జనంకు అన్ని ఏర్పాట్లు



**నేరేడుచర్ల ఆగస్టు30 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం అంజలి స్కూల్లో ఏర్పాటు చేసిన వినాయకుని మూడు రోజులు పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఘనంగా శోభాయాత్ర చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు అంగరంగ వైభవంగా సన్నాయి మేళాలతో డ్యాన్సలతో కోలాటాలతో ఊరేగించారు మరియు నేరేడుచర్ల చిల్లిపల్లి మూసి నది వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం కు అన్ని ఏర్పాట్లు పోలీసుల పర్యవేక్షణ లొ పూర్తి చేశారు జానపాడ్ రోడ్ లో గల ఫర్టిలైజర్స్ షాప్ నందు గల వినాయక మండపం దగ్గర ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలు కు హాజరై సాంస్కృతి కార్యక్రమాలను వీక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# వినాయక భక్తులకు బహుమతులు

### కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సలీం అన్నదానం

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 30:-** మిర్యాలగూడ పట్టణం 39వ వార్డు అశోక్ నగర్ లో శబరి అపార్ట్ మెంట్ లో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శనివారం కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ.సలీం ఆధ్వర్యంలో 39 వార్డు చెందిన భక్తులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం సలీం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.





# బత్తాయి సాగుపై అవగాహన కల్పించిన వ్యవసాయ కమిషన్ చైర్మన్

**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 30:-** నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య సభ భవనంలో శనివారం బత్తాయి సాగుపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథి తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ యం.కోదండరెడ్డి అధ్యక్షతన %శ్రీ% నల్గొండ జిల్లా రైతులు బత్తాయి సాగు ఎలా చేయాలి, మొక్కను ఎలాపెంచాలనీ సమావేశంలో తెలిపారు. సమావేశంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, వ్యవసాయ కమిషన్ మెంబర్స్ సునిల్, అడిషనల్ కలెక్టర్లు జె. శ్రీనివాస్, ఎం.నారాయణ్ అమిత్ వివిధ వ్యవసాయశాఖ సమంధిత అధికారులు మాజీ కౌన్సిలర్ నల్గొండ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, తంగేళ్ల సత్తిరెడ్డి, వేములపల్లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొంగర్ల వినోద్, వెంకట్ రెడ్డి, బత్తాయి రైతులు పాల్గొన్నారు



# జాదురావుపేటలో భూ సేకరణపై గ్రామసభ



**కాటారం,ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని జాదురావుపేట గ్రామంలో చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ లో బాగంగా గూడూరు ( పెద్ద చెరువు) ట్యాంక్ విస్తరణ కొరకు భూ సేకరణ పై శనివారం రోజున పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు.ట్యాంక్ విస్తరణ కొరకు అవసరమగు 3 - 23 గుంటల భూమి కొరకు భూ నిర్వాసితుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్,ఎస్డీసీ కార్యాలయ సిబ్బంది,ఇరిగేషన్ ఏఈఈ,తహశీల్దార్ నాగరాజు,గిర్దావర్,సీనియర్ అసిస్టెంట్,పంచాయతీ కార్యదర్శి,రెవిన్యూ సిబ్బంది,గ్రామ ప్రజలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికసంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకై కృషి చేయాలి





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 30:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు ఎంపిటీసీ క్లస్టర్ పరిధిలోని కిష్టాపురం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ సుందర్ నాయక్ అధ్యక్షతన,బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించగా,ముఖ్య అతిథిగా గ్రామ పార్టీ ఇంచార్జి, యువజన నాయకులు లకావత్ వెంకట్ నాయక్ పాల్గొని త్వరలో జరగబోయే జెడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల గురించి చర్చించారు.అదే విధంగా ఓటర్ లిస్ట్ లో ఏమైనా అవకతవకలు ఉన్నా,కొత్తగా ఎవరైనా అప్లై చేసేవారు ఉన్నా వారిని గుర్తించి అప్లై చేసేలా సహకరించాలని,త్వరలో జరగబోయే ఎన్నికలలో పార్టీ ఆదేశాలానుగుణంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి దయన్నకి గిఫ్ట్ గా అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోడ రాజునాయక్,సీనియర్ నాయకులు,బోడ గోవర్దన్ నాయక్, బాలోజీ నాయక్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రీబ్యూటరీ ఫెన్సన్ విధానాన్ని అమలు చేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(30)** కాంట్రీబ్యూటరీ ఫెన్సన్ విధానాన్ని ప్రభుత్వం అమలుచేయాలని నాల్గవతరగతి ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,సిరి బొమ్మల. సుధాకర్,జ్యోతిలు డిమాండ్ చేశారు.ఈసందర్భంగా పాత ఫెన్సన్ సాధన పోరాట సభ వాల్ పోస్టర్నుఆవిష్కరించినఅనంతరం వారు మాట్లాడారు.రేపు సెప్టెంబర్ ఒకటవ తేదిన నిర్వహించే సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో సునీత శ్రీధర్,శేఖర్,రాజు,శీను,తారా, రేణుకలు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ అభ్యంతరాలపై సమీక్షా సమావేశం

**కాటారం,ఆగస్టు 30 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున ఉదయం ఎంపిడిఓ అడ్డూరి బాబు అధ్యక్షతన మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ లిస్ట్ జాబితాలో అభ్యంతరాల గురించి చర్చలు జరిపారు.ఈ కార్య క్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి,పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



